# తల్లీ భారతి వందనం

**రచన:** శ్రీ దాశరథి కృష్ణమాచార్య

**తాళం:** ఏక తాళం (4)

**పల్లవి:**

తల్లీ భారతి వందనం
నీ ఇల్లే మా నందనం | - 2
మేమంతా నీ పిల్లలము
నీ చల్లని ఒడిలో మల్లెలము || - 2
|| తల్లీ భారతి ||

**చరణం 1:**

తల్లిదండ్రులను గురువులను
ఎల్లవేళలా కొలిచెదమమ్మా | - 2
చదువులు బాగా చదివెదమమ్మా
జాతి గౌరవం పెంచెదమమ్మా || - 2
|| తల్లీ భారతి ||

**చరణం 2:**

కుల మత భేదం మరిచెదము
కలతలు మాని మెలిగెదము | - 2
మానవులంతా సమానమంటూ
మమతను సమతను పంచెదము || - 2
|| తల్లీ భారతి ||

**చరణం 3:**

తెలుగుజాతికి అభ్యుదయం
నవభారతికి నవోదయం | - 2
భావి పౌరులం మనం మనం
భారత జనులకు జయం జయం || - 2
|| తల్లీ భారతి ||